క్లుప్తంగా

కాకాణి నివాళి



పొదలకూరు : మండలంలోని మహ్మదాపురానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత బి.మాలకొండారెడ్డి తండ్రి చినమస్తాన్‌రెడ్డి మృతిచెందారు. ఈ క్రమంలో మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మస్తాన్‌రెడ్డి భౌతికకాయం వద్ద ఆదివారం నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కరిపరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు పి.అశోక్ కుమార్‌రెడ్డి, గడ్డం తిరుపాల్‌రెడ్డి ఉన్నారు.

శివసాయి మందిరంలో వార్షికోత్సవం నేడు



ముత్తుకూరు : మండలంలోని వల్లూరులో కొలువైన శివసాయి బాబా మందిరంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం జరుగుతాయని నిర్వాహకుడు వల్లూరు మోహనరావు ఆదివారం తెలిపారు. ఇందులో భాగంగా విశేష హోమం, పుష్పయాగం, గ్రామోత్సవం ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో రావాలని విజ్ఞప్తి చేశారు.

అంబేడ్కర్‌కు నివాళి



బుచ్చిరెడ్డిపాళెం : భారత్ గౌరవ్ దివస్ సందర్భంగా మండలంలోని రామచంద్రాపురం కాళయకాగొల్లు దళితవాడలో బీజేపీ రూరల్ అధ్యక్షుడు సిద్దన మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకటరమణయ్య, నెల్లూరు సుబ్రహ్మణ్యం, బాలరాఘవరెడ్డి, గండి రఘురామయ్య, పెంచలయ్య, జ్యోతి, సుబ్రహ్మణ్యం, చల్లా రాము పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ



మనుబోలు : మండలంలోని వీరంపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు కనుపూరు కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ సభ్యుడు వర్దినేని మస్తాన్ నాయుడు ఆదివారం పుస్తకాలు పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హైస్కూల్ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలు, కొండుపాళెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

కోవూరు : మండలంలోని పడుగుపాడు వద్ద ఉన్న ఎస్‌టీఎస్ వద్ద మరమ్మతుల కారణంగా కోవూరు మండలంతో పాటు బుచ్చిరెడ్డిపాళెం మండలంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రమేష్ చౌదరి తెలిపారు. వ్యవసాయ వినియోగదారులకు 3 ఫేస్ సప్లై ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, మిగిలిన సప్లై రాత్రి ఇస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వెంకటాచలం: పురుగు మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిడిగుంటపాళెం గ్రామానికి చెందిన కోడి రామయ్య (47) ఆదివారం మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. రామయ్య కుటుంబ కలహాలతో ఈనెల 21 తేదీన తన ఇంట్లో పురుగు మందు తాగాడు. కుటుంబసభ్యులు గుర్తించి వెంటనే చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. రామయ్య కుమారుడు చైతన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

యోగా సాధనతో జీవన విధాన మార్పు

నెల్లూరు(బృందావనం): జీవన విధానాన్ని మార్చగల శక్తి యోగా సాధనకు ఉందని హరిద్వార్‌లోని పతంజలి యోగ్ పీఠ్ సెంట్రల్ ఇన్‌చార్జి చీఫ్ పరమార్థదేవ్ మహరాజ్ పేర్కొన్నారు. నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో ఉచిత సమీకృత యోగా శిబిరాన్ని పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, యోగా మిత్రమండలి జిల్లా శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో యోగా ప్రాధాన్యాన్ని ఆదివారం ఆయన వివరించారు. ప్రాణాయామం, ధ్యాన పాఠాలను దాదాపు 250 మందికిపైగా సాధకులు అభ్యసించారు. రామచంద్ర మిషన్ నెల్లూరు కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

గణతంత్ర దినోత్సవాన్ని కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ముత్తుకూరు : మత్స్యకళాశాలలో..



పొదలకూరు : జెండా వందనం చేస్తున్న తహసీల్దార్



పొదలకూరు : ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీఓ





వెంకటాచలం : వీఎస్‌యూలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

పొదలకూరు : మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బి.శివకృష్ణయ్య జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. పోలీసులు కవాతు వందనం ప్రదర్శించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ డీవీ నరసింహారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీటీసీలు కె.రామిరెడ్డి, జి.శ్రీనివాసులు, జి.లక్ష్మీకల్యాణి, దస్తగిరి పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను సీఐ ఎ.రామకృష్ణారెడ్డి, ఎస్సై హనీఫ్ ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ శివనాయక్, పొదలకూరు డీఎన్నార్ జెడ్పీ బాల, బాలికల ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు జెండాలను ఆవిష్కరించారు. పొదలకూరు క్లస్టర్ హెల్త్ సెంటర్, మహ్మదాపురం పీహెచ్‌సీలో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నరసింహారావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. పొదలకూరు సచివాలయాల్లో సెక్రటరీ శ్రీనివాసులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా సర్పంచ్ చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. విజేత, నాగార్జున, అమరావతి తదితర ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ నాయకుల వేషధారణలతో పిల్లలు ఆకట్టుకున్నారు.

- **ముత్తుకూరు** : అదాని కృష్ణపట్నం పోర్టులో సీఈఓ జగదీష్ పటేల్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, సెక్యూరిటీ గార్డుల వందనాన్ని స్వీకరించారు. మత్స్యకళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ బాలసుబ్రమణియన్, రెవెన్యూ కార్యాలయంలో డీటీ ప్రదీప్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నాగమణి, ముత్తుకూరు, కృష్ణపట్నం పోలీస్‌స్టేషన్లలో ఎస్సైలు విశ్వనాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి మువ్వన్నెల పతాకాలను ఎగురవేశారు. నేలటూరులోని ఏపీజెన్‌కో ప్రాజెక్టు, సబ్‌రిజిస్ట్రార్, వ్యవసాయశాఖ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు.
- **వెంకటాచలం** : మండలంలోని వెంకటాచలం, సర్వేపల్లి, కసుమూరు, కనుపూరు, చెముడుగుంట, నిడిగుంటపాళెం, గుడ్లూరువారిపాళెం, పూడిపర్తి, పాలిచెర్లపాడులోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు గొలగమూడిలోని జ్యోతిరావు పూలే బీసీ బాలికల పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. అలాగే పోలీస్‌స్టేషన్, ఐసీడీఎస్ కార్యాలయం, స్వర్ణభారత్ ట్రస్ట్, అక్షర విద్యాలయం, ప్రభుత్వ వసతి గృహాలతో పాటు సరస్వతీనగర్ వద్దనున్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో జాతీయ జెండాను ఎగురవేశారు.
- **మనుబోలు** : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జలజాక్షి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్బయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై రవిచంద్రకుమార్, మనుబోలు పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గరుడయ్య, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఎగురవేశారు. మనుబోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన చెర్లోపల్లి గ్రామానికి చెందిన కురుగొండ సుమంత్‌ను ప్రిన్సిపల్ వేణుగోపాల్, అధ్యాపకులు అభినందించారు.



తోటపల్లిగూడూరు : తహసీల్దార్ కార్యాలయంలో..



తోటపల్లిగూడూరు : సౌత్‌ఆములూరులో..

- **తోటపల్లిగూడూరు** : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్రావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వీరేంద్రబాబు జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, ఎంపీటీసీ సభ్యుడు రాయపు శీనయ్య పాల్గొన్నారు. అలాగే పేడూరు పీఏసీఎస్ కార్యాలయంలో సీఈఓ రమణమూర్తి జెండా వందనం చేశారు. సౌత్‌ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో వైస్ ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసులనాయుడు ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. హెచ్‌ఎం అహ్మద్‌బాషా, సర్పంచ్ చెరుకూరు సరళకుమారి పాల్గొన్నారు.



మనుబోలు తహసీల్దార్ కార్యాలయంలో..



మనుబోలు పోలీస్‌స్టేషన్‌లో..



మనుబోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



వెంకటాచలం : నిడిగుంటపాళెంలో..

త్రివర్ణ శోభితం



కోవూరు ఎంపీడీఓ కార్యాలయంలో..

కోవూరు : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నిర్మలానంద బాబా, మండల కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ లీలాప్రకాష్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ సుజాత, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే సంఘమిత్ర కార్యాలయంలో ఏపీఎం సుబ్బరాజు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శ్రీనివాసరావు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓలు రహీమ్, వై.చెంచులక్ష్మమ్మ జెండాను ఎగురవేశారు.

- **కొడవలూరు** : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కె.స్ఫూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్ఐ సునీల్‌కుమార్‌రెడ్డి, డీలర్ల సంఘ అధ్యక్షుడు మాల్యాద్రి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఏవీ సుబ్బారావు జెండా వందనం చేశారు. ఎంపీపీ జి.జ్యోతి, ఎంఈఓలు జి.వసంతకుమారి, ఎన్.అంకయ్య, ఈఓపీఆర్డీ సాయిప్రసాద్, ఎంపీటీసీ పి.అనిల్‌కుమార్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. యల్లాయపాళెం జెడ్పీ హైస్కూల్‌లో వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు పూర్వ విద్యార్థి పి.వెంకటరాజేష్‌– సుప్రజ దంపతులు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం ఎ.మోహన రామలింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొడవలూరు పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి మురళీ జెండాను ఎగురవేశారు. సర్పంచ్ కామాక్షి, స్థానిక నాయకులు రమణయ్య, కోవూరు వెంకీ పాల్గొన్నారు.
- కోవూరు సెషన్స్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి పి.చైతన్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. న్యాయవాదులు పాల్గొన్నారు.
- **బుచ్చిరెడ్డిపాళెం** : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఇదేవిధంగా నగర పంచాయతీలో ఉత్తమ పనితీరు కనపరిచిన ఉద్యోగులను సన్మానించారు. కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.
- **విడవలూరు** : స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్‌తో సహా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ నగేష్‌కుమారి, ఎస్సై నరేష్ పాల్గొన్నారు.
- **ఇందుకూరుపేట** : పల్లిపాడులోని పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కో-కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఆశ్రమ కమిటీ సభ్యుడు గణేశం సుమంత్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. గాంధీ, స్థల దాత పొణకా కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల కార్యాలయంలో ఎంపీడీఓ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. అలాగే కొత్తూరులోని జీవీకే చిన్మయ విద్యాలయంలో కరెస్పాండెంట్ హరిత, ప్రిన్సిపల్ బసిరెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఎస్సై నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.



ఇందుకూరుపేట : గాంధీ ఆశ్రమంలో..



కొడవలూరు : జెండాను ఎగుర వేస్తున్న తహసీల్దార్ స్ఫూర్తి



కొడవలూరు ఎంపీడీఓ కార్యాలయంలో..



యల్లాయపాళెం హైస్కూల్‌లో..



కోవూరు కోర్టులో..



బుచ్చిరెడ్డిపాళెం : మున్సిపల్ కార్యాలయంలో..



విడవలూరులో..

దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి



వెంకటాచలం : దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వాములవ్వాలని వీఎస్‌యూ ఇన్‌చార్జి వీసీ విజయ భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని కాకుటూరులో ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీలో జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యం కేవలం పాలనా విధానం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. వీఎస్‌యూలో వివిధ విభాగాల్లో పనిచేసిన అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు పొందడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కాగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వీఎస్‌యూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపల్ సీహెచ్ విజయ పాల్గొన్నారు.



ముత్తుకూరు : కృష్ణపట్నం పోర్టులో జెండా వందనం చేస్తున్న సీఈఓ జగదీష్ పటేల్



ముత్తుకూరు : కృష్ణపట్నం పోలీస్‌స్టేషన్‌లో..

కామాక్షితాయికి కానుకల బహూకరణ



ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న మహేష్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం : జొన్నవాడలోని కామాక్షితాయి అమ్మవారికి భక్తులు ఆదివారం పలు కానుకలు బహూకరించారు. చెన్నైకి చెందిన అమరా సుధీర్ దంపతులు అమ్మవారికి సుమారు 109 గ్రాముల విలువైన వెండి పంచపాత్ర ఉద్ధరణిని సమర్పించారు.

- మండలంలోని శ్రీరంగరాజపురానికి చెందిన పుత్తేటి మహేష్‌రెడ్డి– హరిత దంపతులు రూ.50 వేల విలువైన ల్యాప్‌టాప్‌ను ఈఓ వెంకట శ్రీనివాసులురెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాతలకు అమ్మవారి దర్శనం కల్పించారు. శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు.



అమ్మవారికి సమర్పించిన వెండి పంచపాత్ర ఉద్ధరణి

విశిష్ట సేవలకు పట్టం

విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి పురస్కారాలు వరించాయి. నెల్లూరులోని పోలీసు కవాతు మైదానంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఆనంద్ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఎస్పీ కృష్ణకాంత్, జేసీ కార్తీక్ పాల్గొన్నారు.

కోవూరు : కోవూరు విద్యుత్‌శాఖలో ఈఈగా పనిచేస్తున్న రమేష్ చౌదరి, పడుగుపాడు పంచాయతీ కార్యదర్శి హజరత్‌బాబు పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి మండల సిబ్బంది అభినందనలు తెలిపారు.

- **బుచ్చిరెడ్డిపాళెం** : బుచ్చి ఎంపీడీఓ శ్రీహరి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే మండల పంచాయతీ విస్తరణాధికారి నారాయణరెడ్డి, కామాక్షితాయి దేవస్థానం ఆలయ ఉద్యోగి కె.మురళీకృష్ణ, బుచ్చిరెడ్డిపాళెం మెప్మా అధికారి వి.అంకయ్య, హోమ్‌గార్డు వి.నాగరాజు అవార్డులు అందుకున్నారు.
- **ముత్తుకూరు** : కృష్ణపట్నం సీఐ రవినాయక్, ముత్తుకూరు ఎస్సై విశ్వనాథరెడ్డి ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.
- **విడవలూరు** : స్థానిక ఎంపీడీఓ ఒ.నగేష్ కుమారి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.
- **కొడవలూరు** : ఎస్సై కోటిరెడ్డికి విశిష్ట పురస్కారం దక్కింది. దీంతో ఆయన్ను సీఐ సురేంద్రబాబు, విడవలూరు ఎస్సై నరేష్ అభినందించారు.
- **పొదలకూరు** : మండలంలోని మహ్మదాపురం పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఆరోగ్య పర్యవేక్షకుడు కె.శ్రీనివాసులు, ఆరోగ్య సహాయకురాలు యు.పెంచలమ్మ, మిడ్‌లెవల్ ప్రొవైడర్లు డి.కవిత, కె.అమల, ఆశావర్కర్లు సీహెచ్ అంకమ్మ, పి.సుబ్బమ్మ పురస్కారాలను అందుకున్నారు.
- **తోటపల్లిగూడూరు** : మండల ఇన్‌చార్జి తహసీల్దార్ కృష్ణప్రసాద్, డీటీ శివయ్య, ఎస్సై వీరేంద్రబాబు, పేడూరు పీఏసీఎస్ సీఈఓ రమణమూర్తి, కోడూరులోని అంబేడ్కర్ గురుకుల కళాశాల అధ్యాపకురాలు కామాక్షమ్మ అవార్డులు అందుకున్నారు. మనుబోలు : రక్తదానంపై విస్తృతంగా అవగాహన కల్పించినందుకు మండలంలోని కొమ్మలపూడి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రగిరి అజయ్‌బాబుకు పురస్కారం వరించింది. ఈ సందర్భంగా ఆయన్ను ఎంఈఓలు వేణుగోపాల్‌రెడ్డి, రమేష్‌కుమార్, హెచ్‌ఎం డేనియల్ అభినందించారు.



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఈఈ రమేష్ చౌదరి



పడుగుపాడు కార్యదర్శి హజరత్‌బాబు



కొడవలూరు ఎస్సై కోటిరెడ్డి



విడవలూరు ఎంపీడీఓ నగేష్‌కుమారి



ముత్తుకూరు ఎస్సై విశ్వనాథరెడ్డి



పొదలకూరు : ప్రశంసాపత్రాలను చూపుతున్న ఆరోగ్య సహాయకులు



బుచ్చిరెడ్డిపాళెం ఎంపీడీఓ శ్రీహరి




మెప్మా అధికారి అంకయ్య



మురళీకృష్ణ



హోమ్‌గార్డు నాగరాజు



నారాయణరెడ్డి



ఉపాధ్యాయుడు అజయ్‌బాబు



ఇన్‌చార్జి తహసీల్దార్ కృష్ణప్రసాద్

డీటీ శివయ్య

పీఏసీఎస్ సీఈఓ రమణమూర్తి

తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు